క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మున్సిపల్ మాజీ పాలకవర్గ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసభ్యులకు మున్సిపల్ మాజీ పాలకవర్గ సభ్యులు సోమవారం రూ.55 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థికసాయం చేసేందుకు సహకరించిన మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జక్కుల వెంకయ్య, మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు తన్నీరు మల్లికార్జున్, యల్లావుల రాములు, జడ శ్రీనివాస్, తేజావత్ రవినాయక్, పుల్లయ్య, కాశయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, రవి, కిరణ్, రాము, పిచ్చయ్య, బ్రహ్మారెడ్డి, శంబయ్య, ఉమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్ట కామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ కొండారెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటం బహూకరణ



చిత్రపటం అందజేస్తున్న ముత్యాలయ్య

మునగాల : హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో గ్రంథ పాలకుడిగా విధులు నిర్వర్తిస్తున్న రేపాల గ్రామానికి చెందిన డా.సోమపంగు ముత్యాలయ్య సోమవారం ఆ గ్రామపంచాయతీకి డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని సర్పంచ్ పల్లి రమణకు బహూకరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సొంపంగు నాగరాజు, సీపీఎం నాయకులు తుమ్మ సతీష్, రావులపెంట రమేష్, కాంగ్రెస్ నాయకులు వీరారెడ్డి చిట్యాల మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జిల్లేపల్లి వీరస్వామి, ఎర్ర ముత్తయ్య, చీమ ప్రశాంత్, క్రాంతి, సాయి, తిరపయ్య పాల్గొన్నారు.

బీఎస్పీ కమిటీ ఎన్నిక

మోతె : మండల పరిధిలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో సోమవారం బీఎస్పీ పార్టీ మండల బ్యాండ్ మేళం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఏపూరి సురేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ బహుజన రాజ్యం నిర్మాణం కోసం కృషి చేస్తానన్నాడు. తన ఎన్నికకు సహకరించిన కోదాడ నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

బూరుగడ్డ ఆలయంలో ఘనంగా దీపావళి వేడుకలు



స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, మంగళహారతులు, అభిషేకం, ఆరాధన, బాలభోగ నివేదన, మంగళాశాసనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో రథోత్సవం, 1008 దీపపు కుందులతో దేవాలయంలో దీపారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, ధర్మకర్తలు సురభి కుషల్, పవన్, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్ చార్యులు, మనోహరాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాళోజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

భానుపురి : పట్టణంలోని హోప్ స్వచ్ఛంద సేవా సమితి కార్యాలయంలో హోప్, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దైద వెంకన్న అధ్యక్షతన ప్రజాకవి కాళోజీ నారాయణరావు 21వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవి, రచయిత, సామాజిక కార్యకర్త హమీద్ ఖాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భానుపురి సాహితీ వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి, కార్టూనిస్టు ఆనందరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు తన్నీరు ప్రమీల, కనకయ్య, నజీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పేదలకు ఇళ్లు

- కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇళ్లులేని నిరుపేదలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హుజూర్‌నగర్ పరిధిలోని ఫణిగిరి గుట్ట ప్రాంతానికి చెందిన పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు అక్కడ భూమి సేకరించి ఇళ్లు నిర్మించామని అప్పటి నుంచి అసంపూర్తిగా ఉన్న ఇళ్లను ప్రభుత్వం కావాలనే పూర్తి చేయడం లేదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయడమే కాకుండా ఇళ్లు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఆది, సోమ వారాల్లో మేళ్లచెరువు మండలం వేపలమాదారంనకు చెందిన జక్కుల శంభయ్యతో పాటు పలువురు, వివిధ గ్రామాలు, పట్టణంలోని పలు వార్డుల్లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, అల్లం ప్రభాకర్‌రెడ్డి, సాముల శివా రెడ్డి, కోతి సంపత్‌రెడ్డి, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, రవినాయక్, బాలాజీనాయక్, వి.కృష్ణగౌడ్, సర్పంచ్, నరేష్, అశోక్, బాలకృష్ణ, బి.శ్రీను, యరగాని నాగన్నగౌడ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : మాట్లాడుతున్న ఎంపీ, కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

చిలుకూరు : కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిలుకూరులోని సీపీఐ భవన్‌లో సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నాయకుల మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా, మండల కార్యదర్శులు బెజవాడ వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, ఎంపీపీ ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ శిరీషానాగేంద్రబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, హనుమంతరావు, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నేరేడుచర్ల : కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి కోరారు. ఈమేరకు సోమవారం మున్సిపాలిటీలోని 2వ వార్డు శివాజీనగర్, 7వ వార్డు రాంపురం, 10వ వార్డు మున్సిపల్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, నాయకులు సైదులు, నాగరాజు, పున్నయ్య, మోహన్‌రావు, రమాదేవి, సత్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.



చిలుకూరు : సీపీఐ భవన్‌లో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రఘునాథపాలెంలో..

మఠంపల్లి : రఘునాథపాలెంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు పకీర్‌అహ్మద్, జమీల్, వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, నాగులుమీరా, పున్నయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలి



మోతె : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : కబ్జాల కోరల నుంచి హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ప్రజలే కాపాడాలని ఎన్‌డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం మండలంలోని కరక్కాయలగూడెంలో ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లుతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు ఏళ్లుగా అవినీతి, అక్రమాలకు హుజూర్‌నగర్ నియోజకవర్గం అడ్డాగా మారిందని ఆరోపించారు. అవినీతిపరులను పారదో లాలంటే బీఆర్‌ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ ఎమ్మె ల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంకతి ప్రభాకర్, నాయకులు అంకతి లక్ష్మీనారాయణ, వినయ్, వంశీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

నడిగూడెం : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, షేక్ జహీర్, థామస్, వీరన్న, ఫయాజ్, శ్రీను, దుర్గయ్య, సీతయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మోతె : మండలంలోని సిరికొండ గ్రామంలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 150 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ మైనంపాటి గుర్వారెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాతృనాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి, పులి ఈదయ్య, ఉర్లుగొండ సర్పంచ్ మామిడి అనిత వెంకటేశ్వర్లు, నూకల మధుసుదన్‌రెడ్డి, చిన వెంకటరెడ్డి, నివాస్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే నడిగూడెంను మోడల్ మండలంగా తీర్చిదిద్దుతా

- కోదాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్

నడిగూడెం : తనను రెండోసారి గెలిపిస్తే నడిగూడెం మండలాన్ని అభివృద్ధిలో మోడల్ మండలంగా తీర్చిదిద్దుతానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని తెల్లబల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, చాకిరాల, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, పాలడుగు ప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మునగాల : మండలంలోని ఆకుపాములలో సోమవారం కోదాడ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో గ్రామ సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకుడు షేక్ రషీద్ ఆధ్వర్యంలో 30 మైనార్టీ కుటుంబాల వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ నాయకులు వల్లపురెడ్డి రామిరెడ్డి, కేసగాని నాగేశ్వరరావు, చింతల శ్రీనివాస్, కోరుట్ల సైదులు, పోలంపల్లి వీరు, వెంకటనారాయణ, బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

- హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : అభివృద్ధికి ఆకర్షితులైన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని బీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మఠంపల్లి మండలానికి చెందిన పలవురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో భూక్యా భజన్‌నాయక్, సనిగండ్ల సైదులు, వెంకటసుబ్బారావు, వెంకటనారాయణ, నరసింహారావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, రంగయ్య తదితరులు ఉన్నారు. నవీన్‌నాయక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

మోతె : మండలంలోని నామవరం గ్రామంలో సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారు గుండారపు వెంకన్న, ఎస్‌కె జానీ, చాంద్, మైబ్, బండారు వినోద్, రాయి శ్రీకాంత్, ఆకుల రాజు, ప్రేమ్, చెవుల మహేష్, జ ంగి మల్లయ్య, దైద మహేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, ఆరె లింగారెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

'నాయకులు కావాలనే నాపై బురద జల్లుతున్నారు'

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో కొందరు నాయకులు కావాలనే తనపై బురద జల్లుతున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తిగత స్వార్థం కోసం అభివృద్ధి చెందుతున్న తనలాంటి నిజాయితీ పరుడిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారు పేద ప్రజల కష్టాలను పట్టించుకోరని ఆరోపించారు. ప్రజలు కొందరికి త్వరలోనే రాజకీయ సన్యాసం ఇవ్వబోతున్నారన్నారు. తనను గెలిపిస్తే ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, కల్లూరి శివారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

మాదిగలను మళ్లీ మోసం చేసేందుకు కుట్ర

పెన్‌పహాడ్ : ఎన్నికల్లో మాదిగల ఓట్లతో అధికారంలోకి వచ్చి రెండోసారి మాదిగలను మోసం చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని టీఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ కత్తి ఉపేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడారు. 2018లో అధికారంలోకి వస్తే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన మోదీ.. హామీని నెరవేర్చలేదని అన్నారు. మళ్లీ ఇప్పుడు మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడూరు ఉపేందర్, కత్తి రవీందర్, ఒగ్గు వీరయ్య, రాజు, ఆరె ప్రభాకర్, ఒగ్గు రాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నదానం

నేరేడుచర్ల : వాసవీ క్లబ్ గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి- లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతకోటేశ్వర్‌రావులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. పేదలకు స్టీల్ డబ్బాలు పంపిణీ చేశారు. అదేవిధంగా దీపావళి అమావాస్య సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మిరియాల ప్రసాద్–శోభ దంపతులు, రేపాల జగన్- రాజ్యలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వనిత క్లబ్ కార్యదర్శి పాలిశెట్టి సంధ్య, కందిబండ శ్రీనివాస్‌రావు, నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, చందా కిషన్, వాసు, మధు, రోజ ఉన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో..

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 260 మంది అయ్యప్ప మాలధారులు పాల్గొనట్లు దేవాలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు.



నేరేడుచర్లలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

అన్నదానానికి వాసవీక్లబ్ 104ఏ గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి –శ్రీలక్ష్మి దంపతులు, బోళ్ల వెంకటరెడ్డి – కవిత, వెలిదేషు కృష్ణ- వేలాద్రమ్మ దంపతులు సహకరించినట్లు పేర్కొన్నారు.

వృద్ధాశ్రమంలో..

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన విద్యుత్ ఉద్యోగి షేక్ మస్తాన్ దశదిన కర్మ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మస్తాన్ కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : రాష్ట్రంలోని తొలి సూర్యక్షేత్రమైన తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్ రెడ్డి, కర్నాటి నాగేశ్వర్‌రావు, కక్కిరేణి చంద్రశేఖర్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుతో నిర్వాహకులు

కోదాడఅర్బన్ : జాతీయ విద్యా దినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా కోదాడలోని కేఆర్ ఆర్ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుంచి 12 జట్లు పోటీ పడగా తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ హుజూర్‌నగర్ జట్టు ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో రన్నర్‌గా గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్ చిలుకూరు గెలుపొందినట్లు నిర్వాహకుడు డాక్టర్ కొత్తపల్లి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్, ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పోతుగంటి నాగేశ్వరరావులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో దోరకుంట అశోక్ లేల్యాండ్ బ్రాంచ్ మేనేజర్ ఎంవీ రమేష్, డాక్టర్ పార్థు, డాక్టర్ చైతన్యకుమార్, జింకల నవీన్, ఓరుగంటి నవీన్‌కుమార్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

స్క్రూట్నీలో ఎనిమిది నామినేషన్ల తిరస్కరణ

- కోదాడలో తిరస్కరణకు గురైనవి మూడు
- హుజూర్‌నగర్‌లో ఐదు..

హుజూర్‌నగర్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్ల స్క్రూట్నీ ప్రక్రియ సోమవారం ముగిసింది. మొత్తం 40 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో ఐదుగురి నామినేషన్లు స్క్రూట్నీలో తిరస్కరణకు గురైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. వాటిలో సాముల శివారెడ్డి, చిలకల కిషోర్‌కుమార్, నాగారపు పాండు, కేతావత్ కిషన్, సపావట్ సుమన్‌ల నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఆయన వివరించారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉన్నట్లు ఆయన తెలిపారు.

కోదాడలో మూడు నామినేషన్లు తిరస్కరణ

కోదాడ : కోదాడ అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్‌ల్లో అధికారులు మూడింటిని సోమవారం తిరస్కరించారు. కోదాడ స్థానానికి దాఖలైన



హుజూర్‌నగర్ : ఆర్వో కార్యాలయంలో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

39 నామినేషన్లను కోదాడ ఎన్నికల అధికారి సూర్యనారాయణ సమక్షంలో అధికారులు పరిశీలించి ఇండిపెండెంట్లుగా నామినేషన్‌లు దాఖలు చేసిన చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, నూకల పద్మావతిరెడ్డి, చెవుల వెంకటేశ్వర్లులు సరైన పత్రాలు సమర్పించకపోవడంతో వారి నామినేషన్లు అధికారులు తిరస్కరించారు. ప్రస్తుతం 36 మంది నామినేషన్‌లు నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్నట్లు, నామినేషన్‌ల ఉపసంహరణకు ఈ నెల 15 వరకు సమయం ఉన్నట్లు ఆర్వో సూర్యానారాయణ తెలిపారు.

కమ్యూనిస్టులతోనే ప్రజాసమస్యలు పరిష్కారం

మునగాల : కోదాడ నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులును గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే పార్టీలు కావని, ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే చట్టసభలలో సీపీఎం అభ్యర్థులను పంపించాలన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమావేశంలో సీపీఎం కోదాడ నియోజకవర్గ కన్వీనర్ బుర్రి శ్రీరాములు, పార్టీ అభ్యర్థి మట్టిపల్లి సైదులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి కొండారెడ్డి, రేఖ లింగయ్య, స్టాలిన్‌రెడ్డి, జ్యోతి, తుమ్మ సతీష్, ఉపేంద్ర, ఆరె.రామకృష్ణారెడ్డి, సైదులు పాల్గొన్నారు.



మునగాల : జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మిని గెలిపించాలి

గరిడేపల్లి : నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న హుజూర్‌నగర్ సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కీతవారిగూడెం గ్రామంలో సీపీఎం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, మాజీ సర్పంచ్ రాసముల రామస్వామి, దోసపాటి భిక్షం, అంబటి భిక్షం, శ్రీనివాస్, మీసా మట్టయ్య, మైబెల్లి, సోమయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో నిలబెడతా

మునగాల : కమ్యూనిస్టులను గెలిపించడం ద్వారానే కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, కోదాడ నియోజకవర్గ ప్రజలు అవకాశం ఇస్తే కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెడతానని సీపీఎం అభ్యర్థి మట్టిపెల్లి సైదులు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని జగన్నాథపురంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో అవకాశవాద, ధన రాజకీయాలకు అధికార బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు పాల్పడుతున్నందున రెండు పార్టీలను ఓడించాలన్నారు. అనంతరం సైదులు గ్రామంలో గడపగడపకు తిరిగి తనకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు వీరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగణుపుల ముత్యాలు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, తుమ్మ సతీష్, వెంపటి వీరబ్రహ్మం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టపల్లిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మిచెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకార్చనలు, మూలవిరాట్‌మూర్తికి, పంచామృతాభిషేకం, ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లను నూతన పట్టువస్త్రాలంకరణలో కల్యాణతంతు మొదలుపెట్టారు. ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయంలో నీరాజన మంత్రపుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. క్షేత్రంలోని శివాలయంలో గల శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు,విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు, శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఆనందోత్సాహాలతో దీపావళి

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో దీపావళి పండుగను ఆదివారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నోములు, వ్రతాలు నిర్వహించారు. సాయంత్రం వేళ ఇళ్ల ముందు దీపాలు వెలిగించి, చిన్నా పెద్ద అంతా కలిసి బాణసంచా కాల్చి ఆనందంగా గడిపారు.

– సాక్షి నెట్‌వర్క్



నేరేడుచర్లలో ఇంటిముందు దీపాలు వెలిగిస్తున్న మహిళలు



గరిడేపల్లిలో..



హుజూర్‌నగర్ : బాణసంచా కాల్చుతున్న కుటుంబ సభ్యులు



చిలుకూరులో..



మేళ్లచెరువులో..

రూ.లక్ష ఆర్థికసాయం అందజేత

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన ఆతుకూరి శ్రీను గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు సహకారంతో ఎల్కపల్లి సుధాకర్ సోమవారం మృతుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, గోగుల ఈదయ్య, అంజయ్య, సైదులు, శ్రీనివాస్, భిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.